నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 28
మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# రాజుకున్న ఎన్నికల వేడి.......

**ఆలూ లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు రాజకీయ పార్టీ లు ఆరోపణలు, ప్రత్యారోపణలతో జిల్లా లో ఎన్నికల వేడి రాజుకొనేలా చేస్తున్నారు. నామినేషన్ ల పర్వం కాక ముందే ఈ పరిస్థితి రావడం పై రాజకీయ విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు.**

**నెల్లూరు, ప్రతినిధి,మూరం రెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్)** ఎన్నికల వేడి మొదటి సారిగా కోవూరు నియోజకవర్గం లో ప్రారంభమైంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని తొలుతకోవూరు నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తి గతం గా దూషించారు. దీంతో తెలుగుదేశం పార్టీ వర్గీయలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రకటనలు ఇచ్చారు. దీని పై ప్రసన్న కుమార్ రెడ్డి మరింత ఆగ్రహం గా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంత, కనకం, జూదం తప్ప ఏమి తెలియదని విమర్శించారు. దీంతో పాటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మగాడు కాదని, మగాడు అయితే తన ప్రశ్నలకు తానే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మైకు పట్టుకుంటే వణికి పోయేవాడికి ఎం. పి. టికెట్ ఎందుకని ప్రశ్నించారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు రెచ్చిపోయి రాజ్యసభ్యులు గా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి లను జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం లో జరిగిన కుంభాభిషేకం లో వారు ఆది దంపతులు అని ప్రసన్న కుమార్ రెడ్డి పొగిడిన విషయాన్నీ గుర్తుచేశారు. వైస్సార్సీపీ లో ఉన్నప్పుడు వారు ఆది దంపతులు అయినా వేమిరెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీ లోకి వచ్చేటప్పటికి విరోదులు ఎలా



అయినారని ప్రసన్న కుమార్ రెడ్డి ని ప్రశ్నించారు. రాజ్యసభ సీటు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ని వెన్నుపోటు పొడిచారని ప్రసన్న కుమార్ రెడ్డి పదే పదే విమర్శించడం దేశం నేతలకు ఆగ్రహం తెప్పించింది. తెలుగుదేశం పార్టీ నేతలు ప్రసన్న కుమార్ రెడ్డి తండ్రి దివంగత నేత నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ఉండి చనిపోతే కాంగ్రెస్ పార్టీ ఆయన వారసులైన నీకు, నీ తమ్ముళ్లకు మొండి చేయి చూపి పెళ్లకూరు రామచంద్రా రెడ్డి ని బరిలో నిలిపిన విషయం ప్రసన్న కుమార్ రెడ్డి గుర్తు చేసుకోవాలని దేశం నేతలు విమర్శిస్తున్నారు. రాజకీయం గా కోవూరు నియోజకవర్గం నుంచి అంగడి సర్దుకొని కోటకు బయలుదేరాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు అప్పటి జిల్లా అధ్యక్షులు మీమామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాళ్ళు పట్టుకొని చంద్రబాబు నాయుడు సహకారం

మిగతా 2లో

## రాత్రికలగంటారు... ఉదయాన్నే చెబుతారు

- నెల్లూరు నగరాన్ని కలలో డెవలప్ చేశారేమో...!
- వైసీపీ నేతలపై నారాయణ సెటైర్లు
- నేనెవ్వరిని విమర్శించలా...
- అభివృద్ధే నా నినాదం
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- ప్రజలతో మమేకమై...వారి కష్టసుఖాలు తెలుసుకున్న వీపీఆర్, నారాయణ
- వచ్చేది మన ప్రభుత్వమే
- వెంకటేశ్వరపురంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ
- ఇద్దరికి బ్రహ్మరథం పట్టిన తెలుగు తమ్ముళ్లు, ప్రజలు



3లో...

## వ్యక్తిగత విమర్శలు చేయొద్దు.... జిల్లా కలెక్టర్

- నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా ఎటువంటి ఖాళీలు లేకుండా పూర్తి చేయాలి
- అన్ని వివరాలను నామినేషన్ లో పొందుపరచాలి
- ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించండి
- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్



2లో...

## అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్న నారాయణ.

**-వైసిపి హయాంలోనే నగర అభివృద్ధి- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.**



**నెల్లూరు (పొలిటికల్) న్యూస్:**ఎన్నికలలో అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్న నారాయణపైవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ

మిగతా 2లో

## వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే......



3లో...

## అమ్మని గెలిపించండి అండగా ఉంటుంది.....

**ప్రశాంతమ్మ కుమార్తె నీలిమారెడ్డి**



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-**అమ్మని గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతమ్మ కుమార్తె నీలిమారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె నగర పంచాయతీలోని రెండో వార్డ్ కౌన్సిలర్ జోగుంట ఉత్తమ స్నేహ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. ప్రజలకు తమన్నమంటూ భరోసా ఇస్తూ

మిగతా 2లో

# రాజుకున్న ఎన్నికల వేడి.......

తో నందమూరి తారక రామారావు ద్వారా టికెట్ పొందిన విషయం మర్చిపోయావా ప్రసన్న అంటూ దేశం నేతలు విమర్శలు సందించారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడు దేవుడని ఎన్నోసార్లు చెప్పి వారిని వెన్నుపోటు పొడిచి నాకు రాజకీయ జీవితం లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ లో చేరిన నీవు వెన్నుపోట్లు గురించి మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందంటూ తెలుగుదేశం పార్టీ నేతలు సోషల్ మీడియా లో ట్రోల్ చేస్తున్నారు. నెల్లూరు కు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు ఒక్క అడుగు ముందుకు వేసి బ్రతికి ఉన్న తమ్ముళ్లకు కోటలోని కోటమ్మ తల్లి దేవస్థానం లో చనిపోయారని పిండ ప్రధానాలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డి కంటే నీచ సంస్కృతి ఎవరికీ ఉంటుందని విమర్శిస్తున్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాక్యాలతో బాధ పడ్డ నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గం పై పూర్తి స్థాయిలో గురిపెట్టారు. దీంతో నియోజకవర్గం లో వైస్సార్సీపీ నేతలను స్వయంగా కలిసి తనకు సహకరించాలని కోరివారిని పార్టీ లోకి ఆహ్వానించారు. బుచ్చిరెడ్డి పాలెం లో ఇప్పటికే సూరా శ్రీనివాసులు రెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, నందకుమార్, నున్నా శ్రీనివాసులు, పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరితో పాటు నియోజకవర్గం లోని అన్నీ మండలాలనుంచి పెద్ద పెద్ద స్థాయి లో ఉన్న వైస్సార్సీపీ నేతలు తెలుగుదేశం పార్టీ లో చేరిపోయారు. ప్రసన్న కుమార్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి లపై చేసిన వ్యాక్యాల తరువాత తన పార్టీ నేతలను నిలుపుకోవడం లో విఫలమైన్నారు. ప్రభాకర్ రెడ్డి మైక్ పట్టుకుంటే వణికిపోతారని ప్రసన్న చేసిన విమర్శలకు మంగళవారం నాడు బుచ్చిరెడ్డి పాలెం లోని లేఔట్ లో జరిగిన బహిరంగ సభలో మైక్ పట్టుకొని మాట్లాడారు. దీనిపై సైతం వైస్సార్సీపీ సోషల్ మీడియా విభాగం ట్రోల్ చేయడం తో ఎన్నికల వేడి రాజుకొంది. నామినేషన్ లు కంటే ముందు ఎన్నికల వేడి రాజుకోవడం తో ఎన్నికల సమయం కు వాతావరణం ఎలా మార్పు చెందుతుందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన. చెందుతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు కోవూరు నియోజకవర్గం లో మొదలైనా పలు నియోజకవర్గాలలో ప్రస్తుతం వేడి రాజుకొంటుంది.ఉదయగిరి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్. ఆర్. ఐ. అని ఎన్నికలు అయిపోయిన తరువాత కనిపించకుండా పోతారని వైస్సార్సీపీ విమర్శలను దేశం నేతలు తిప్పి కొట్టుతున్నారు.తమ పార్టీ అభ్యర్థి స్వంత నిధులతో నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని వైస్సార్సీపీ నేతలు తమ స్వంత నిధులతో ఏమి చేసారో తెలపాలని నిలదీస్తున్నారు. కావలి నియోజకవర్గం సైతం నియోజకవర్గఅభ్యర్థి పై విమర్శలు రావడం తో ఆ పార్టీ నేతలు కావ్య కృష్ణా రెడ్డి స్వంత నిధులతో చేసిన అభివృద్ధి ని వైస్సార్సీపీ అభ్యర్థి రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అవినీతి పై విమర్శల వానలు కురిపిస్తున్నారు. ఈ విమర్శలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరస్పర దాడులు తప్పవని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వ్యక్తిగత విమర్శలు చేయొద్దు.... జిల్లా కలెక్టర్

**నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయకుండా, భారత ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా అన్ని ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. ఫామ్ ఏ, ఫామ్ బి లలో ఇంకుతో మాత్రమే సంతకాలు చేసి ఉండాలని సూచించారు. అభ్యర్థులు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు తేదీలను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలని, దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా, మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని, 29న నామినేషన్ల విత్ డ్రా ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా ఇంకుతో సంతకం చేసి అందజేయాల్సి ఉంటుందన్నారు. పార్లమెంట్ అభ్యర్థులు 2ఎ, అసెంబ్లీ అభ్యర్థులు 2బి నూతన ఫార్మేట్లో నామినేషన్ పత్రాలను అందజేయాలన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆపై మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్ వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు ఒక ప్రపోజర్ ను, ఇతర అభ్యర్థులు పదిమంది ప్రపోజర్లను పొందుపరచాలన్నారు. అభ్యర్థులు ఒక ఎలక్షన్ ఏజెంట్ తో పాటు, మరొక అడిషనల్ ఏజెంట్ ను ఎక్స్పెండిచర్ వివరాల నమోదు కోసం నియమించుకోవచ్చని తెలిపారు. నామినేషన్ల చివరి రోజు మధ్యాహ్నం మూడు గంటల వరకు అఫిడవిట్లను ఆర్వోకు అందజేయాలని, ఏవైనా పొరపాట్లు ఉంటే ఆర్వో సూచనల మేరకు స్క్రూటీని రోజు సరిచేసిన అఫిడవిట్లను అందజేసే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు ఎవరూ కూడా అసత్యపు ఫిర్యాదులు చేయవద్దని, వాస్తవమైన ఫిర్యాదులను చేసి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. సెక్షన్ 127 ఏ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్ ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్రణపై పబ్లిషర్ వివరాలు ముద్రించాలని, అలాగే ప్రింటర్లు తాము ప్రింట్ చేసే ప్రచార అంశాలపై తెలియ జేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 20,41,258 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని, వచ్చే నెల 15 వరకు ఫామ్ 6 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 6644 ఫామ్ 6 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి జి నారాయణ, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, మస్తానయ్య, బి.ఎస్.పి పార్టీ నుంచి శ్రీరామ్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అమ్మని గెలిపించండి అండగా ఉంటుంది.....

ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. అమ్మను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండడమే కాకుండా కంటికి రెప్పలా చూసుకుంటారన్నారు. గ్రామంలోని డ్రైనేజీ తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను లిఖితపూర్వకంగా నమోదు చేసుకొని గెలిచిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్సభకు పోటీ చేస్తున్నారని ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రశాంత్ అమ్మ గెలుపు అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు.జూగుంట పురుషోత్తం మాట్లాడుతూ రెండవ వార్డులో జూగుంట కళ్యాణ్ ను కౌన్సిలర్గా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.యంవి శేషయ్య మాట్లాడుతూ ప్రజలకు ఆరు గ్యారెంటీలు తప్పక అందుస్తామన్నారు.టిడిపి వస్తే రాష్ట్రం అభివృద్ధి లో బాటలో ముందుకు సాగుతుందన్నారు.మాజీ బుచ్చి సర్పంచ్ జూగుంట స్నేహలత మాట్లాడుతూ నగర పంచాయతి లో అనేక సమస్యలు వున్నాయని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం అవ్వాలంటే టిడిపిని గెలిపించుకోవాలన్నారు.యువతకు జాబ్ గ్యారంటి, నిరుద్యోగ భృతి,పేదలకు పక్కా గృహాలు మంజూరు,అనేక పదకాలు ప్రజల వద్దకు తేవడం జరుగుతుందన్నారు. నీలిమారెడ్డి ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రభాకర్ రెడ్డి వల్లూరు శ్రీనివాసులు, వేమిరెడ్డి ప్రశాంతమ్మ కోడలు హర్షిత, జోగుంట పూలనేని సురేష్ జోగుంట మోహన్ ,తదితరులు ఉన్నారు.

## అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్న నారాయణ.

పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర టిడిపి అభ్యర్థిగా విద్యాసంస్థలు అధినేత పొంగూరు నారాయణ ప్రతి సంవత్సరం పిల్లల దగ్గర 2 వేల కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తారు అని తెలిపారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి సామాన్యుడు అయిన కలీల్ అహ్మద్ ను వైసిపి అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు.ఖలీల్ అహ్మద్ ను అభ్యర్థిగా నియమించిన నాటి నుండి టిడిపి అభ్యర్థి నారాయణకు అహంకారం ఎక్కువ అయింది. నారాయణ రాజకీయాలకు పనికి రారు,నారాయణ పచ్చి అబద్దాలు చెప్తున్నారు.నెల్లూరు నగరం లో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వున్నంత వరకు నారాయణ ఒకరకంగా వున్నారు,ఇప్పుడు పరుష పద జాలం ఉపయోగిస్తున్నారు.

నారాయణ ని మేము ఎప్పుడూ అగౌరవంగా మాట్లాడలేదు.

నా పేరు పలికేందుకు కూడా ఇష్టం లేదని నారాయణ చెప్పడం అతని అహంకార ధోరణికి నిదర్శనం.

కాంట్రాక్టర్ ల కోసమే నారాయణ పనులు చేశారు,ప్రజలకోసం కాదు.

నేను నెల్లూరు లో అభివృద్ధి చేశాను అని చెప్పుకునే నారాయణ అభివృద్ధి పేరుతో అండర్ డ్రైనేజీ,వాటర్ సిస్టమ్,ఎండ్ టు ఎండ్ పనులు అస్తవ్యస్తం గా చేశారు.ఆనాడు అధికారం లో రాష్ట్రంలో మున్సిపల్ శాఖ లో నారాయణ, కేంద్రంలో వెంకయ్య నాయుడు

అధికారంలో ఉండే పుట్టినగడ్డకు ఏం చేశారు.భూగర్భ డ్రైనేజీ పేరుతో టెండర్లు లో కోట్ల రూపాయలు అవినీతి చేశారు, ప్రభుత్వం నుండి నిధులు తో కాక ఇతర మార్గాల్లో 830 కోట్లతో అధిక వడ్డీకి రుణాలు తెచ్చి ప్రజల పై ఋణభారం మోపారు.

ఎక్కడైనా పనులు మొదలు పెట్టాక కొంత పూర్తి చేశాక మిగతా చేసుకుంటూ పోతారు,కానీ మూడేళ్లు పనులు చేసిన నారాయణ ఒక్క ఇంటికి కూడా నీరు అందించలేక పోయారు.70 సంవత్సరాల క్రితం నుండి నెల్లూరులో విజయవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ అమలుతున్నది.2015లో పబ్లిసిటీ కోసం 830 కోట్లతో అప్పులు చేసిన అండర్ గ్రౌండ్,డ్రైనేజీ మరియు వాటర్ సిస్టం పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి.నారాయణ ఆర్భాటాల ప్రచారాల కోసం మూడుసార్లు రోడ్లను బ్లాక్ చేసి నిర్లక్ష్యంగా జెసిబి లతో రోడ్లు వేయడం జరిగింది.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లో సరైన కొలతలు లేకుండా చేసినందు వలన డ్రైనేజీ వాల్స్ కొన్ని చోట్ల రోడ్ల పైకి వచ్చి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.నేను సింగపూర్ కు వెళ్లాను అక్కడ మాదిరి నారాయణ అప్పట్లో చేసిన 700 కోట్ల అప్పులు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించింది.. వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 100 కోట్లతో సర్వేపల్లి కాలువకు శాశ్వత రివిట్మెంట్..100 కోట్లతో జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్మెంట్..600 కోట్ల రూపాయలు తో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవే కాక 1100 వందల కోట్ల రూపాయల తో నెల్లూరు సిటీ నియోజక వర్గం లో అభివృద్ధి చేసుకున్నాం ఇవి కాక వందల కోట్లు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వంది.మూడువేల కోట్ల రూపాయల పైన అభివృద్ధి పనులు జరిగాయి.. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కృష్ణపట్నం పోర్టు,శ్రీ సిటీ, మెనకూరు సెజ్,మాస్ ఫ్యాబ్రిక్ పార్కులు,ఇఫ్కో కిసాన్ పార్క్, కృష్ణపట్నం సెజ్, సింహపురి యూనివర్సిటీ, నెల్లూరుకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ,స్వర్ణముఖి బ్యారేజ్ రామాయపట్నం పోర్ట్, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్,నెల్లూరు బ్యారేజ్ మరియు సంఘం బ్యారేజ్ ఇవే కాక ఎన్నో మధ్యతరగతి పరిశ్రమలు ఆత్మకూరు దగ్గర రెండు పరిశ్రమలు విలేజ్ హెల్త్ క్లినిక్ లు, ప్రైమరీ అండ్ హెల్త్ క్లినిక్ లు, రైతుబజార్ లు ఇలా అడుగు అడుగునా వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి జరిగింది ఆని పేర్కొన్నారు.

## ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్



**నెల్లూరు (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ హరి నారాయణన్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ వారి చాంబర్లో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులను రవాణా చేయడం గాని, నిల్వ చేయడం గాని చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించేలా పోస్టర్లను రూపొందించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ దివ్య ప్రత్యూష పాల్గొన్నారు.

సూర్య

గురువారం 28 మార్చి 2024

## వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే......

## - నెరవేర్చని హామీలు...అబద్ధపు హామీలతో ప్రజల్ని మోసం

## - ప్రజలందరూ సైకిల్ గుర్తుకే ఓటేయండి

## - టీడీపీ నగరాధ్యక్షుడు మామిడాల మధు, మహిళా అధ్యక్షులు కప్పిర రేవతి

**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో... ఆ పార్టీ నగరాధ్యక్షులు మామిడాల మధు, మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతిలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. జగన్ పార్టీని ఎందుకు ఓడించాలని...ఆ పార్టీకి ఎందుకు ఓట్లు వేయకూడదో ప్రజలకి క్షుణ్ణంగా వివరించారు. 85% హామీలు ఎగ్గొట్టినందుకు జగన్‌ను ఓడించాలన్నారు. మద్య నిషేదం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాల్ని నాశనం చేశారన్నారు. లివర్, కిడ్నీలు చెడిపోయి 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంటగలిపినందుకు జగన్ పార్టీని ఓడించాలన్నారు. కరెంటు రేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడన్నారు. మెగా డీఎస్సీ పేరుతో...నిరుద్యోగ యువతను మోసం చేశాడన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలండర్ హామీకి విరుద్దంగా జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసి దగా చేశారని చెప్పారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెరీదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానన్న హామీపై మడమ తిప్పేశాడని ఆరోపించారు. టిడ్కో ఇళ్ళను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చాడన్నారు. చంద్రన్న 16 లక్షల మందకి ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వగా... దానిని జగన్ రెడ్డి 9 లక్షల మందికి కుదించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాగే అంగన్ వాడీలకు తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ ఇస్తా హామీని కూడా విస్మరించారన్నారు. రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500 లకే కుదించాడన్నారు. 10. కౌలు రైతులందరికీ వడ్డీ లేకుండే రూణాలు, లీటరు పాలకు రూ.4 సబ్సిడీ ఇస్తాను, ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని, అదే విధంగా కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తానన్న చెప్పి నట్టేట ముంచేశాడన్నారు. సి.పి.ఎస్ రద్దు చేస్తానని చెప్పి...నేను చెప్పలేదని మాటను మార్చేశాడన్నారు.

ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హామీపై ఇచ్చి తల్లులను మోసం చేశాడన్నారు. అన్న క్యాంటీన్లు కొనసాగిస్తామన్న చెప్పాడని...వాటిని అయితే పూర్తిగా ఎత్తేసి నిరుపేదల కడుపు కొట్టాడని ధ్వజమెత్తారు. ప్రధానంగా ఇమాం, మౌజంలకు నెలకు రూ.15 వేలు ఇస్తానని, అలాగే పాస్టర్లకు ఇళ్ళు కట్టిస్తామన్న కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడన్నారు. అసైన్డ్ భూముల్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చి... దానికి విరుద్ధంగా 14 లక్షల ఎకరాలు కబ్జా చేశారని విమర్శించారు. ఇలా 85% హామీలు అమలు చేయలేదని... 99% చేశానని అబద్దాలు చెప్పి...ఐదేళ్లు గడిపేశాడన్నారు. 100 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ అని అన్నారు. గత ఐదేళ్లుగా అబద్ధపు హామీలతో ప్రజల్ని మోసం చేసి... ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. అందుకే ఫ్యాన్ గుర్తుకి ఓటేయకుండా... జగన్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కూడా రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... అభివృద్ధి, సంక్షేమం చేసే తెలుగుదేశం ప్రభుత్వానికి అండగా నిలవాలని వారు కోరారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులుతో బొల్లినేని సమావేశం,

**మేజర్ న్యూస్ ( కలిగిరి) :::** మండల కేంద్రమైన కలిగిరిలోని బొల్లినేని క్యాంపు కార్యాలయం లో ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ బొల్లినేని వెంకట రామారావు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల ముఖ్య నాయకులతో సమావేశం అవటం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8 మండలాల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

# రాత్రికలగంటూరు...ఉదయాన్నే చెబుతారు

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**రాష్ట్రానికి నాశనం చేయటానికి జగన్ సిద్ధమయ్యాడని...మళ్లీ ఆయనే వస్తే...ఇంకా సర్వనాశనం చేస్తాడని... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా...ఆయన నెల్లూరు నగరం 53,54వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని...డాన్ బాస్కొ స్కూల్, జండా చెట్టు సెంటర్ తదితర ప్రాంతాల్లో... నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి...పర్యటించారు. ముందుగా డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి...ప్రతీ షాపుకెళ్లి...వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ...వారితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. స్థానికంగా ఉన్న ఒక టీ స్టాల్‌లో టీ తాగి.. వారి యోగక్షేమాలు...చిరు వ్యాపారులు పడుతున్న అవస్థలను అడిగి తెలుసుకున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేస్తే.. అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారికి చెప్పారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే...మీ కష్టాలు...బాధలు అన్నీ తీరిపోతాయని కొండంత భరోసా ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓట్లు వేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు అండగా నిలవాలని ఆయన ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగరాభివృద్ధిపై వైసీపీ నాయకులపై చెబుతున్న మాటలపై ఆయన సెటైర్లు వేశారు. రాత్రి కలగంటారేమో....అన్నీ మేమే చేశామని ఉదయాన్నే చెబుతుంటారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, అన్న క్యాంటీన్లు, ఏసీ బస్ షెల్టర్లు, బారా షహీద్ దర్గా, నెక్లెస్ రోడ్డు ఇలా అన్నీ అభివృద్ధి చేసింది మేమే అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్ధం కావడం లేదని...ఇప్పటికైనా ఇలాంటి అబద్దపు మాటలను మానుకోవాలని వైసీపీ నాయకులు ఆయన హితవు పలికారు. అమరావతి రాజధాని కోసం నేను అనేక దేశాలు తిరిగానన్నారు. అనేక డెవలప్ కంట్రీస్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఉందని...అందుకే అక్కడ దోమలు అన్న మాట ఉండదన్నారు. అలాంటి సిస్టమ్ నే నేను మున్సిపల్ శాఖామంత్రి ఉన్న సమయంలో రూ. 550 కోట్లతో తీసుకువచ్చానన్నారు. ఎలక్షన్ కోడ్ రావడంతో...చివరిలో ఆగిపోయిందని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను కోసం రూ. 1100 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. దానిని మేము హడ్కో లోన్ తేవడం వల్లే...ఈ ప్రభుత్వం ఆపేసిందన్నారు. ఎందు కంటే...మళ్లీ మున్సిపాలిటీ కట్టే విధంగా చేశామన్నారు. అంత పెద్ద మొత్తం నెల్లూరు కార్పొరేషన్ భరించ లేదని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి... దానిని బడ్జెట్‌లో పెట్టించానన్నారు. దీని వల్ల...నెల్లూరు ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం లేకుండా చేశానని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రిని అడిగి బడ్జెట్ రిలీజ్ చేసుకోలేక...దానిని ఆపేశారని ఆరోపించారు. 2024లో అధికారంలోకి రాగానే...చంద్రబాబునాయుడుని అడిగి బడ్జెట్ రిలీజ్ చేయించుకొని...ఖచ్చితంగా రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి...నెల్లూరు సిటీని దోమలు లేని నగరంగా మారుస్తానని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. అదే విధంగా రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని...డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు చేశానన్నారు. రానున్న ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఎంపీగా వేమిరెడ్డి

గెలిస్తే...కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంతోపాటు...నేను గెలిస్తే...రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి... నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేయడంతోపాటు... నిరుపేదలు ఆర్ధికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే యువతకి, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తామని పేర్కొన్నారు. నేను, వేమిరెడ్డి డబ్బులు సంపాదించుకోవడం రాజకీయాల్లోకి రాలేదని... ప్రజా సేవ చేసేందుకే మేమిద్దరం రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ డ్రైనేజి అంటేనే...ప్రజలకి నారాయణ గుర్తు వస్తున్నారన్నారు. 2014 నుంచి 2019 టీడీపీ ప్రభుత్వంలో నారాయణ రాష్ట్రం నుంచి నిధులు తీసుకువచ్చి ఆ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దాదాపు 90 శాతం పూర్తి చేశారన్నారు. డివిజన్‌లోని ఏ ఇంటికెళ్లినా...డ్రైనేజీ సమస్యనే మా దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. మేమంతా 2014లో పొరపాటు చేశాం...అప్పుడు మీకే ఓటేసి ఉంటే...ఈ రోజు...ఈ సమస్య ఉండేది కాదని ప్రజలే చెబుతున్నారన్నారు. నెల్లూరు నగరాన్ని నారాయణ ఎంత అభివృద్ధి చేశారో...ఇప్పుడు తెలుస్తుంది ప్రతీ ఇంటికెళ్లితేనని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మీరందరూ నారాయణ భారీ మెజారిటీతో గెలిపించాలని... అందుకు డబుల్ అభివృద్ధిలో చూపిస్తారని పేర్కొన్నారు. అలాగే నన్ను కూడా ఎంపీగా గెలిపించాలని... కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 53 54 క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ , 53 కార్పొరేటర్ సుజాత, 53 ఇంచార్జ్ సుదీర్, అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , మౌళి, జనసేన పార్టీ ఆలియా, బూత్ ఇంచార్జి మంజు, శ్రీను, షాజహాన్, రఫీ..54 అధ్యక్షుడు షాహిద్, 53 54 ప్రధాన కార్యదర్శి లు భోగాల రవికుమార్ మరియు ఇబ్రహీం.. కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆదాలకు ఈస్టర్ పండుగ ఆహ్వానం

**నెల్లూరు ( మేజర్ న్యూస్)** క్రైస్తవ సోదరులకు అతి ముఖ్యమైన ఈస్టర్ పండగను పరిష్కరించుకొని ఆదివారం చింతరెడ్డిపాలెం గ్రామంలోని ఆర్సీ చర్చిలో నిర్వహింపనున్న ఈస్టర్ పండుగ వేడుకల్లో పాల్గొనవలసిందిగా నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని చింతారెడ్డిపాలెం క్రైస్తవ సోదరులు హృదయపూర్వకంగా ఆహ్వానించారు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి ఈస్టర్ పర్వదిన పండుగలో పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తు దివ్య ఆశీస్సులు పొందాలని ఆర్సీ చర్చి ఫాదర్ డాక్టర్ మార్టిన్ పారిష్ ఆధ్వర్యంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎంబేటీ ఏసు నాయుడు, చినబాబు



చింతారెడ్డిపాలెం గ్రామ క్రైస్తవ పెద్దలు హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

# గొల్ల కందుకూరులో కోటంరెడ్డి కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గం గొల్లకందుకూరు గ్రామంలో ఇంటింటికి కోటంరెడ్డి కుటుంబం 2వ విడత ప్రచారాన్ని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ మరియు కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు, నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి గొల్లకందుకూరు గ్రామంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.



## మలిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించినబీదా రవిచంద్ర ,మాలేపాటి.

**కావలి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి ఈశ్వరమ్మ మంగళవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ నాయకులు బీదా రవిచంద్ర, మాలేపాటి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుంటూరు కన్నబాబు, రాష్ట్ర




కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తో కలిసి బుధవారం మలిశెట్టి నివాసానికి వెళ్లి మలిశెట్టి ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మలిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## .ఆత్మకూరు నియోజకవర్గంలో టిడిపి తొలి ఎన్నికల ప్రచారసభ నేడే




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల తొలి ఎన్నికల ప్రచార సభ గురువారం మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో నిర్వహించనున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థులుగా ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీచేయనున్న విషయం తెల్సిందే. రామనారాయణరెడ్డి ఇటీవలనే తెలుగుదేశం అభ్యర్థిగా నియమితులు కావడంతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాగా ఎన్నికల తొలిబహిరంసభ మాత్రం గురువారం ప్రప్రథమంగా పార్లమెంటు అభ్యర్థితో కలిసి నిర్వహించనున్నారు. అత్యంత పవిత్ర ఖాజానాయబ్‌రసూల్ దర్గాలో ప్రత్యేక పూజలనంతరం ఎన్నికల ప్రచార బహిరంగసభలో ఆనం, వేమిరెడ్డిలు ప్రసంగించనున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి అనేక వర్గాల వారు ఆనం సమక్షంలో తెలుగుదేశంలో చేరిన విషయం తెల్సిందే. కాగా ఏఎస్‌పేటలో కూడా పెద్దఎత్తున వైసిపినుండి తెలుగుదేశంలో చేరనున్నారన్న ప్రచారం సాగుతోంది. కాగా గురువారం తొలిఎన్నికల బహిరంగసభ కావడంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆరు మండలాలనుండి టిడిపి, జనసేన. బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికంగా హాజరుకానున్నారని చెబుతున్నారు.ఈ సభను విజయవంతం చేసి ఎన్నికల శంఖారావం పూరించి పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారానికి రామనారాయణరెడ్డి శ్రీకారం చుట్టనున్నారని చెబుతున్నారు.



**నెల్లూరు నగరంలో శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవం ను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదగిరి నరసింహస్వామి ఎదుర్కోలు ఉత్సవం అత్యంత వేడుకగా సాగింది.**

# ప్రజాస్వామ్యపరిరక్షణ ఐక్యకూటమితోనే సాధ్యం




### -ఆత్మకూరులో "ఆనం" విజయం తధ్యం

### -పార్టీకార్యాలయం ప్రారంభంసభలో "తుమ్మల"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ తెలుగుదేశం,జనసేన, బిజెపిల కూటమితోనే సాధ్యమవుతుందని, రాష్ట్రంలో కూటమికి విజయం చేకూర్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలో ఉమ్మడికూటమితరపున తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్న సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి విజయం తధ్యమని పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపంలో చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అర్చకుని వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి ప్రసంగిస్తూ తమ నాయకుడు, టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలన్ని ఈ ఎన్నికల కార్యాలయంనుండే సాగిస్తామన్నారు. తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అత్యంత సీనియర్, అనుభవజ్ఞుడైన నాయకుడని, గతంలో ఐదేళ్ళు ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించగా ప్రగతిని పరుగులు తీయించారని, అనూహ్యంగా వేల కోట్ల రూపాయలతో శాశ్వత అభివృద్ధి సాధించారని, ఆత్మకూరు అభివృద్ధిప్రదాతగా అందరి మదిలో నిలిచిపోయారని, ఆత్మకూరులో గత పదేళ్ళుగా అభివృద్ధి పడకేసిందని, మళ్ళీ ఆనం వస్తేనే అభివృద్ధి సాధ్యమనే భావన ప్రజల్లో మెండుగా ఉందని, ఆయనకు విజయం చేకూర్చేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తుమ్మల పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అరాచకంగా సాగిందని, దుర్మార్గపుపాలన సాగిందని, రాజధాని లేకుండా చేశారని, నిరుద్యోగసమస్య పెరిగిపోయిందని, పరిశ్రమలు రాలేదని, అభివృద్ధిఅనేదే లేకుండా సాగిందని, మాఫియాల రాజ్యంగా సాగిందని, అన్నింటికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఐక్యకూటమికి విజయం చేకూర్చి రాష్ట్రానికి గత వైభవం తేవాలన్న ఆకాంక్షతో ఆతృతగా ఉన్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషాలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ కార్యదర్శి పల్లవోలు జయాకర్, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు, టిడిపి సోషల్‌మీడియా ప్రతినిధులు తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, మాదాల మస్తాన్‌నాయుడు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తోట సుబ్బారావు, దోర్నాదుల సురేష్‌బాబు, దాసరి మధుసూధనరావు, పొన్నూరు హాజరత్తయ్య, మద్దాలి సతీష్‌బాబు, మెంటా సురేష్‌బాబు, గొరిపర్తి నాగభూషణమ్మ, బొగ్గవరపు శ్రీకాంత్‌నారాయణ, చెరుకూరు పద్మావతమ్మ, షేక్ సాబ్జాన్, గోరీ షబ్బీర్, మీరామొహిద్దీన్, చెరుకూరు వెంకటేశ్వర్లునాయుడు, బగాది సురేష్, ఒంటేరు మల్లికార్జున, నెల్లూరు శివారెడ్డి, పరుచూరు చినరమణయ్య, భీమవరపు మోహన్, చల్లా మోహన్‌రెడ్డి, షేక్ ఖాజామస్తాన్, ఏటూరు ఆనంద్, ఏటూరు అనంత్, ఏటూరు అజయ్, పఠాన్ సాధిక్, పఠాన్ ముజీబ్, పఠాన్ ఖదీర్, అట్టూరు రాము, కలువాయి చైతన్య, విజయకుమార్, ఎస్‌డి ఇలాహి, బెల్లంకొండ ప్రవీణ్, పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## . జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులు ఆదేశించారు. బుధవారం స్థానిక నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడులోని ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రికల ఎన్నికలకు అవసరమైన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జిల్లా ఎస్.పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి, పరిశీలించారు. స్ట్రాంగ్ రూంలు కౌంటింగ్ కేంద్రాల వద్ద చేయవలసిన ఏర్పాట్లపై సంభందిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈవియంలు,పోలింగ్ సామాగ్రిని,పోస్టల్ బ్యాలెట్లు భద్రపరచడానికి స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కళాశాల ఆవరణ చుట్టూ పటిష్ఠమైన బందోబస్తు,లోపల సీసీ కెమెరాలు,బారికేడింగ్ ,లైటింగ్ కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి కె. తిరుమలేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్, అదనపు ఎస్పి సౌజన్య జిల్లా రెవిన్యూ అధికారి లవన్న,రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, రెవెన్యూ , పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాధ స్వామి రధోత్సవంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

## ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని దేవస్థానం ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. స్థానిక రంగనాయకుల పేటలోని దేవస్థానం వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను శానిటేషన్ అధికారులతో కలిసి బుధవారం ఆయన పర్యవేక్షించారు. రథోత్సవానికి పెద్ద సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., ఆదేశాల మేరకు నలుగురు శానిటేషన్ సూపర్ వైజర్లు, 18 మంది శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, 33 మంది మేస్త్రీలు, 300 మంది పారిశుద్ధ్య కార్మికులతో రెండు షిఫ్టులలో ప్రణాళికాబద్ధంగా విధులను నిర్వహిస్తున్నామని డాక్టర్ వివరించారు. దేవస్థానం ప్రాంగణంలో అన్నప్రసాదాల వితరణ కేంద్రం, మజ్జిగ పంపిణీ, మంచినీటి తాగునీరు సరఫరా కేంద్రాల వద్ద ప్రత్యేకంగా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసి సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామని డాక్టర్ వివరించారు. దేవస్థానం ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం వాటిల్లకుండా భక్తులకు అన్ని ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం, మాడ వీధుల్లో పరిశుభ్రత, డ్రైను కాలువల్లో పూడికతీత పనులు, సిల్ట్ తీసివేయడం, బ్లీచింగ్, సున్నం చల్లటం, దోమల నివారణకు ప్రత్యేకంగా ఫాగింగ్ చేపట్టడంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉంచాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ ను దేవస్థానం పరిధిలో ఎవరూ వినియోగించకుండా భక్తులకు అవగాహన కల్పిస్తున్నామని డాక్టర్ వివరించారు. శానిటేషన్ సిబ్బంది చెత్తను రోడ్లపై నుంచి ఏరి వేయడం, వ్యర్థాలను దేవస్థానం ప్రాంగణం నుంచి తరలించే పనులను అధికారులు, సచివాలయ శానిటేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని డాక్టర్ వెంకట రమణ తెలిపారు.

# వాలంటీర్ల పై అక్కసు వెళ్ళగాక్కిన టిడిపి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రతి పథకాలు ఇంటికి చేరుస్తూఆరోగ్య పరం గా ఎప్పటికప్పుడు ప్రజలకి సేవలు చేసి ప్రజల ప్రాణాలు కాపాడినందుక వాలంటీర్ల ని విమర్శించేదిఅని వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం దుత్తలూరు లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

లిఅవ్వతాత లకి ప్రతి నెల 1 వ తేది పొద్దున్నే తలుపులు తట్టి గుడ్ మార్నింగ్ చెబుతూ చిక్కని చిరునవ్వు లతో పించన్లు గడప వద్దకే చేస్తున్నందుకా వాలంటీర్ల ని విమర్శించేది.

లిగతంలొ మీ మాదిరి గా కాకుండా ప్రతి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడప వద్దకే చేస్తున్నందుకా వాలంటీర్ల ని విమర్శించేది.

లిమతి భ్రమించి మాట్లాడుతున్న చంద్రబాబు దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ మీరు ఒక్కసారి 5 కోట్ల మంది ప్రజలని అడగండి... అందరూ వాలంటిర్ల కి చేతులు జోడించి సలామ్ పచ్చ కామెర్లు అయిన మీకు వాలంటీర్ల సేవలు కానరాలేదా. వాలంటీర్ల మీద మీ అనుచిత వ్యాఖ్యలు అర్ధరహితం.దురదృష్టకరం



వాలంటీర్ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ పై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట వెంకటరెడ్డి కలిగిరి మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి దుత్తలూరు సీనియర్ నాయకులు మాలకొండ రెడ్డి దొంతి రెడ్డి జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రచారాన్ని ప్రారంభించిన పసుపులేటి.




## ఆలయంలో ప్రత్యేక పూజలు.

**కావలి మేజర్ న్యూస్: :** పట్టణంలో స్వతంత్ర అభ్యర్థిగా కావలి అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ బుధవారం ఎన్నికల కలగోళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గం కావలి నియోజకవర్గం తీర్చిదిద్దుతానని తెలిపారు. కలుగోళ్ళ శాంభవి అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో అమ్మ దీవెనలతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. అనంతరం పూజారిలో వద్ద వేద ఆశీర్వాదాలు అందుకున్నారు. పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ, 150 కోట్ల సొంత నిధులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిర్వాసిస్తానని తెలిపారు.ఎన్నికల ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాను చెప్పిన ప్రతి హామీని అత్యంత యుద్ధ ప్రాతిపదిక పైన పూర్తి చేస్తారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి పై ప్రత్యేక దృష్టి ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భాష్యం స్కూల్ దగ్గర నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

# పెంచలకోన అభివృద్ధి పై నరసింహ స్వామి సాక్షిగా మేము సిద్ధమే......

### నేదురమల్లి వర్గీయులకు సవాల్ విసిరిన

### మాజీ పెంచలకోన చైర్మన్

### చెన్ను.తిరిపాల్ రెడ్డి

**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం చెన్ను గార్డెన్ లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్రెడ్డి మాట్లాడుతూ పెంచలకోన అభివృద్ధి విషయంలో తనపై చేసిన నిరాధారమైన ఆరోపణలను ఆయన తీవ్రంగా తిప్పికొట్టారు. నేను చైర్మన్ కాకముందు పెంచలకోన ఎలా ఉన్నది చైర్మన్ అయిన తర్వాత ఎంత అభివృద్ధి చెందింది అన్న దానికి నా దగ్గర ఆధారాలు ఉన్నాయని కోట్ల రూపాయలు నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని పెంచలకోన క్షేత్రానికి భూ సర్వే కూడా చేయించామని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని సొంత నిధులతో కూడా ఎంతో అభివృద్ధి చేశానని అది ఆ లక్ష్మీ నరసింహా స్వామికి నాకు మాత్రమే తెలుసు ఆధారాలు కావాలంటే పెంచలకోన ఆఫీసులో ఫైల్లు రూపంలో భద్రంగా ఉన్నాయని పెంచల నరసింహా స్వామి సాక్షిగా నేను ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను చౌక బారువిమర్శలు చేసేవాళ్లు సిద్ధమైతే ప్రమాణానికి రావాలని నేదురుమళ్ళీ వర్గీయులకు సవాల్ విసిరారు.

మండలంలోని ఎంపీటీసీలు అందరినీ ఏకగ్రీవంగా గెలిపించిన చరిత్ర చెన్ను బాలకృష్ణ రెడ్డి దని నేదురుమళ్ళీది కాదని గుర్తు చేశారు.

విమర్శలు చేసేవాళ్లు వాళ్ల స్థాయి ఏమిటో గుర్తు చేసుకొని విమర్శలు చేయాలని దందోలు నారాయణరెడ్డి చరిత్ర మొత్తం మాకు తెలుసు అని దొంగతనంగా టేకు కొయ్యల రవాణా చేసి దొరికిపోయి ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న చరిత్ర, తెల్ల రాయి రవాణా ఉపాధి పనుల్లో అక్రమాలు ఒకప్పుడు బైకులు మీద తిరిగే ఆయన ఇప్పుడు కార్లో తిరుగుతూ ఉండడానికి కారణం ఏంటో అని రాపూరు మండల ప్రజలకు జవాబు చెప్పాలని, మద్యలమడుగులో భూ అక్రమాలు ఇవన్నీ చేసేవారు నేదురుమల్లి గ్యాంగ్ అని ఆనం గ్యాంగ్ చెడ్డి గ్యాంగ్ ఎలా అవుతారని ఆనం మాకు మంచి మార్గాలే నేర్పించాడని మేము చెడ్డి గ్యాంగ్ అయితే మమ్మల్ని చూసి మీరు దాంకోవాలి కానీ విమర్శలు చేయడం ఏంటని మీకు ఓటమి భయం తో ఏదేదో మాట్లాడుతున్నట్లుగా నియోజకవర్గ ప్రజలు బాహాటంగా మాట్లాడుకుంటున్నారని బీసీ నాయకులు జి. వెంకటేశ్వర్లు నేదురమల్లి వర్గీయులపై ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ చిగురుపాటి ప్రసన్న, రాపూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న, పెనుబర్తి తిరుపాల్రెడ్డి, చెన్ను భాస్కర్ రెడ్డి, కూలిపోక కన్నయ్య, సమయం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏ.ఎస్.పేట లో టిడిపి ఎన్నికల ప్రజాగళం సభను విజయవంతం చేయండి

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లో గురువారం సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించనున్న టిడిపి ప్రజాగళం సభను విజయవంతం చేయాలని ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయకులు నంది వివేకానంద రెడ్డి అల్లంపాటి మాధవ రెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి షేక్ ఖాజామియా షేక్ ఖాదర్ భాషా కోరారు ఈ సభకు తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు తొలుత మండల కేంద్రమైన ఏఎస్పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ బాబా దొరసానమ్మల (అమ్మజన్) వారి దర్గాను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి ఏ.ఎస్ పేటలోని ఠాగూర్ స్కూల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో పాల్గొంటారుకావున ఈ కార్యక్రమనికి



తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల టిడిపి నేతలు గురువారం సాయంత్రం జరిగే ప్రజాగళంసభ ఏర్పాట్లను పరిశీలించారు

## కళ్యాణ మండపాలు పరిశీలించిన తహసిల్దార్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కళ్యాణ మండపాలు పాన్ బ్రోకర్స్ పెట్రోల్ బంకును బుధవారం తహసిల్దార్ రవికుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలోని పాన్ బ్రోకర్స్ దుకాణాన్ని పెట్రోల్ బంకును రెండు కల్యాణ మండపాలను పరిశీలించి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కళ్యాణ మండపాల్లో ఎలాంటి రాజకీయ సమావేశాలు నిర్వహించాలన్న ఆర్ఓ అనుమతి ముందస్తుగా తీసుకోవాలని పేర్కొన్నారు అలా తీసుకోకుండా సమావేశాలు నిర్వహించిన చో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్పేట విఆర్ఓ మీరావలి సిబ్బంది పాల్గొన్నారు

## 10వ తరగతి విద్యార్థినికి అస్వస్థత



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షా కేంద్రంలో ఓ విద్యార్థిని బుధవారం అస్వస్థకు గురైంది. మర్రిపాడులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మానస అనే విద్యార్థిని రోజుట్లాగే పరీక్షా కేంద్రానికి హాజరై పరీక్ష రాసి బయటకు వస్తుండగా కళ్ళు తిరిగి కిందపడిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అకస్మాత్తుగా ఆ విద్యార్థిని కుప్పకూలడంతో పలువురు భయభ్రాంతులకు గురయ్యారు. చివరకు వైద్యాధికారులు శ్వాస సమస్య అని తేల్చి చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనప్పటికీ కాసేపు పరీక్షా కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## కావలి సమ్మర్ స్టోరేజీలు నీటి నిల్వలను పరిశీలించిన

## మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ రాబో వేసవి కాలం ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ స్టోరేజ్ నందు నీటి నిల్వాలు మరియు మనమత్తులకు గురైన బోర్లు మరియు తనిఖీలు చేయడం పరిశీలించడం జరిగింది. ఏమైనా మరమ్మతులకు గురైన వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించుటకు తగు సూచనలు సలహాలు ఇంజనీరింగ్ విభాగం వారికి ఇవ్వడం జరిగింది. కావలి పట్టణ ప్రజలకు తాగు నీటిలో ఎలాంటి అలసత్వం లేకుండా చిన్నచిన్న మరమ్మతులకు గురైతే యుద్ధ ప్రాతిపదిక పైన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం వారికి క్రింది సిబ్బంది వారికి ఆదేశాలు జారీ చేశారు . కావలి పట్టణ ప్రజలు వేసవిలో మంచినీరు సరఫరా నిరంతరం ప్రజలకు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా చూడాలని కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు.

## రంగడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి - నెల్లూరు శెట్టిగుంటరోడ్డులో భక్తులకు అన్నదానం చేసిన పొంగూరు రమాదేవి



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం కన్నులపండువగా రంగడి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తజనసందోహం చేపట్టారు. ఈ క్రమంలో 6వ డివిజన్‌లోని శెట్టిగుంటరోడ్డులో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి శిబిరంలో ఏర్పాటు చేసిన రంగడి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం నాడు శెట్టిగుంట రోడ్డులో గత పదేళ్ల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమన్నారు. భగవంతుడిని ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధతో పాటు మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, కొండా ప్రవీణ్, అన్నపూర్ణ, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వెంగళ శెట్టి వారి వివాహ మహోత్సవంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



**సీతారామపురం మేజర్ న్యూస్** మండలం పరిధిలోని సంఘసాని పల్లె గ్రామంలోని మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు చంద్రమ్మ దంపతుల కుమారుడు వెంగళ శెట్టి శ్రీనివాస్ వివాహ వేడుకలకు ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ బుధవారం నాడు హాజరై పెళ్లి వేడుకలో పాల్గొని పెళ్లి కుమారుడు శ్రీనివాస్ ను ఆశ్వీర దించారు. పెళ్లి వేడుకలకు హాజరైన బంధువులను పేరుపేరున పలకరించిన కాకర్ల సురేష్ ప్రతి ఒక్కరిని అవ్వ తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి , సీతారాంపురం సర్పంచ్ కొడవటి కంటి భాగకుమారి, మండల తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ చింతల శీను,సీతారాంపురం మండల నాయకులు స్థానిక నాయకులు బంధుమిత్రులు ఉన్నారు.

### చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 29 కావలి పర్యటన సందర్భంగా రాను ఆయన కావలి పట్టణంలో స్థానిక ఏఎం బేకరీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభను మరియు చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు ముమ్మరంగా కసరత్తు నిర్వహిస్తున్నారు. జడ్పీ మైదానం హెల్ప్ బహిరంగ సభ ప్రాంతాలను పరిశీలించినబీదా రవిచంద్ర మరియు కావ్యా కృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు.

# చంద్రబాబు పాలలోనే అభివృద్ధి- సంక్షేమం చంద్రబాబు పాలన రాష్ట్రానికి సురక్షితం: కావ్య కృష్ణారెడ్డి.



**కావలిమేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి బుధవారం 18వ వార్డులో వార్డు ఇంచార్జ్ ఎస్.హరి మరియు వార్డు నాయకులతో కలిసి పట్టణంలో తుఫాన్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ పేరిట రాష్ట్రంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రైతులకు రైతులకు ఏడాదికి 20,000 ,18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెల ప్రతి నెల 1500, వృద్ధులకు 4000 పెన్షన్, డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగుల ఉన్నవారికి మూడు వేల ఉచితభృతి, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్స్ నీ అందిస్తున్నారని ఇంకా అనేక పథకాల ద్వారా ప్రజా, ప్రయోజనాలు అందుతున్నాయని చంద్రబాబు చేతుల మీదుగా రామాయపట్నం పోర్ట్ జువ్వల దిన్నే షిప్పింగ్ హార్బర్ కావలి స్థితిగతులను మార్చనున్నాయని తనకు ఒక్క అవకాశం కల్పించి గెలిపించాలని అలాగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో వార్డులో ప్రజలు కావ్య నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కావ్య నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి అతని యందు అతనికి జేజేలు కొడుతున్నారు.

# ఘనంగా రాష్ట్ర వైసీపీ నేత వై.వి రామిరెడ్డి జన్మదిన వేడుకలు

### .శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు , (మేజర్ న్యూస్)** రాష్ట్ర వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ ప్రణాళిక బోర్డు సభ్యులు వైవీ రామిరెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బుధవారం జన్మదినం జరుపుకున్న సీనియర్ నాయకులు వై.వి రామిరెడ్డికి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైవీ రామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి నాయకులు, వైవిఆర్ అభిమానులు, అనుచరులు ప్రత్యేక కేక్స్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకులు వై.వి.రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు అధిక సంఖ్యలో ఆయన నివాసంకు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంకు తరలివచ్చారు. హ్యాపీ బర్త్డే టూ యూ వైవీ రామన్న అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాష్ట్ర వైసీపీ నాయకులు వై.వి రామిరెడ్డి తెలిపారు.

# పదో వార్డు కీలక వైసిపి నేత టిడిపిలో చేరిక.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో పదో వార్డులు వైసీపీలో ఎలక మహిళా నేతగా మరియు సంఘ సేవకురాలుగా దగ్గుబాటి అనంతలక్ష్మి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు అధ్యక్షతన నాయకులు వల్లేరు వెంకట కిరణ్ కుమార్ , విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ, వైసీపీతో అభివృద్ధి జరుగుతుందని భావించామని అయితే ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే కూడా ఎలాంటి అభివృద్ధి కావలికి చేసింది లేదని వారు తెలిపారు. కనీసం వార్డ్ లోకూడా అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో పార్టీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత గూటికి....... ఆనందయ్య.

## మాజీ మంత్రి సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక.



**ముత్తుకూరు మార్చి 27( మేజర్ న్యూస్)** కృష్ణపట్నం ఎంపీటీసీ సభ్యులుబొనిగిఆనందయ్య పాత గూటికి చేరుకున్నాడు. తెలుగుదేశం పార్టీలో గతంలో కీలకంగా పనిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ప్రస్తుతం అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానికంగా టిడిపి పార్టీలో చేరిపోయారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన నివాసానికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఆనందయ్యకు మాజీ మంత్రి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు మరో ఐదు మంది టిడిపిలో చేరారు. పాత మిత్రుడు టిడిపిలో చేరడం చాలా ఆనందంగా ఉందని మాజీ మంత్రి సోమిరెడ్డి ప్రశంసించారు. అనంతరం మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. వైకాపా దోపిడీ అక్రమ కేసులు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు బుద్ధి చెబుతారని మాజీమంత్రి హెచ్చరించారు. పరిశ్రమల పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోగా దోచుకు తింటున్నారని మాజీమంత్రి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మాజీ మంత్రి సోమిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, సీనియర్ నాయకులు కోదండ రామయ్య, పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, మాజీ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రావు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, మాజీ ఎంపీపీ దీనయ్య , తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు , నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు, స్థానిక నాయకులు మామిడాల శ్రీనివాసులు, తొండమనాటి వెంకటాద్రి , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చెన్ను బాలకృష్ణారెడ్డికి అశ్రుత నివాళి

**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండల పరిషత్ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ చెన్ను బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం తానం చెర్ల చెన్ను గార్డెన్లో ఆయన కుటుంబ సభ్యులు, రాపూరు మండలం నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు ఆయన సేవలను, ఆయన చూపిన ఆదరభిమానాలను గుర్తు చేసుకొన్నా రు.రాపూరు మండలంలోని ప్రజలందరూ పెద్దాయన అని ఆయన ఎంతో ప్రేమగా పిలుచుకునేవారు. అందరినీ పేరుపేరునా పలకరించే మంచి మనసు ఆయనదని గుర్తు చేసుకున్నారు రాపూరు మండలం రాజకీయాలలో ఆయనది ఒక చరిత్ర,రాపూరు మండలంలోని సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పిటిసిని ఏకగ్రీవంగా వైఎస్సార్ సీపీకి తిరుగులేని విజయాన్ని అందించారని తిరుగులేని రాజకీయవేత్త అని ఇది ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యయనమని గుర్తు చేసుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన రాజకీయ వారసులు వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి మెట్టుకుర ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మా బావగారైన బాలకృష్ణారెడ్డి ఆశయాలకు ఆలోచనకు అనుకూలంగా మేము నడుచుకుంటామని నన్ను ఎమ్మెల్యేగా నియోజవర్గ ప్రజల ఆదరిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు



తీసుకొస్తానని ఒక్క అవకాశం ప్రజలు నాకు ఇవ్వాలని కోరుతూ తన బావ గారిని గుర్తు చేసుకుని కన్నీటి పర్వతులయ్యారు ఈ కార్యక్రమంలో చెన్ను తిరుపాల్రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, జిల్లా జడ్పిటిసి వైస్ ప్రెసిడెంట్ చిగురుపాటి ప్రసన్న, రాపూరు మండలం ఎంపీపీ అధ్యక్షురాలు. కుమ్మరి గుంట ప్రసన్న, మారం రెడ్డి మధు రెడ్డి, రాపూరు ఎంపీటీసీ రేవురు రామచంద్రయ్య, చెన్ను అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విష్ణుని కలిసిన ప్రస్తుత ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రాజకీయాలు రోజురోజుకీ మరుపు తిరుగుతున్నాయి చివరికి ఏ విధంగా దారితీస్తాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే కావలి మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిని ప్రస్తుత కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అల్లూరులో వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్సీపీలో చేరి పార్టీకి తమ సేవలు అందించాలని కోరారు. అలాగే బస్సుయాత్ర జరగనున్న పొద్దుటూరులో సీఎం జగన్మోహన్ రెడ్డిని కలవనున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీ విజయసాయిరెడ్డి కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి.

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజాగళం యాత్రను విజయవంతం చేయండి

### ఎన్నికల శంఖారావంతో వింజమూరు అదరాలి వైసిపి బెదరాలి టిడిపి గెలవాలి

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

**వింజమూరు మేజర్ న్యూస్**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పలమనేరు నుండి ప్రజా గళం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారని అందులో భాగంగా రేపు 29వ తేదీ ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు పట్టణంలో ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రియతమ నేత శ్రీ కాకర్ల సురేష్ గారిని అదేవిధంగా జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఆశీర్వదించాలని కోరుతూ శంఖారావాన్ని పూరించి రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కంకణ బద్ధుడై వస్తున్నారని, ఈ శంఖారావంతో వింజమూరు అధరాలి వైసిపి బెదరాలి టిడిపి గెలవాలని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు.

వింజమూరు మండల కేంద్రం లోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు మరియు రాబిన్ శర్మ టీం తో కలిసి వింజమూరు పట్టణంలోని, బంగ్లా సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ పంచాయతీ బస్టాండ్ పాత బస్టాండ్ సెంటర్లను పరిశీలించారు. అన్నిటికీ అనువైన స్థలం పంచాయతీ బస్టాండ్ గా నిర్ణయించి రోడ్ షో అనంతరం కాన్వాయ్ పైనుండి అక్కడే సభ నిర్వహించేందుకు పెద్దలందరితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్ణయించారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి



పాలన, రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని, వీరికి వత్తాసుగా పోలీస్ రెవిన్యూ మరియు ఇతర శాఖల అధికారులందరు నడుస్తున్నారని వచ్చేది ఉమ్మడి ప్రభుత్వం అని వీరందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇప్పటికైనా అధికారుల్లో మార్పు రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం జనసేన బిజెపి కలిశాయని ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

అనంతరం నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ అయ్యేందుకు హెలిప్యాడ్ స్థలాన్ని రాఘవేంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో నిర్ణయించారు. ఆ స్థలాన్ని నాయకులందరూ వెళ్లి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ ఎంపీపీ శ్రీ కుర్తి రవీంద్రబాబు కాకర్ల వెంకట్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గణపం సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు కోడూరు నాగిరెడ్డి షేక్ మహబూబ్ బాషా నీలం పెరుమళ్ళ ఇతర ముఖ్య నేతలు అభిమానులు ఉన్నారు.

## ఎమ్మెల్యే విష్ణుని కలిసిన ప్రస్తుత ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రాజకీయాలు రోజురోజుకీ మరుపు తిరుగుతున్నాయి చివరికి ఏ విధంగా దారితీస్తాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే కావలి మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిని ప్రస్తుత కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అల్లూరులో వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్సీపీలో చేరి పార్టీకి తమ సేవలు అందించాలని కోరారు. అలాగే బస్సుయాత్ర జరగనున్న పొద్దుటూరులో సీఎం జగన్మోహన్ రెడ్డిని కలవనున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీ విజయసాయిరెడ్డి కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి.

## రంగడి రథోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



నగరంలోని ఆరో డివిజన్ శెట్టిగుంట రోడ్డు లో శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పై కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పొంగూరు నారాయణ సతీమణి శ్రీమతి రమాదేవి మరియు రత్నాకర్ రెడ్డి లు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రథోత్సవ సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషదాయకమని నిర్వహకులను అభినందించారు,ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు మాట్లాడుతూ రథోత్సవం పురస్కరించుకొని సుదీర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు వారికోసం గా గత 23 సంవత్సరముల నుంచి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, గౌస్ బాషా, పేరయ్య, హజరత్ చిరంజీవి, , హరి, శ్రీనివాసులు మరియు డివిజన్ యూత్ పాల్గొన్నారు.

## రాపూరు మండలం చెర్లో పల్లి లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ...



**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు %ఁ% నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేశారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం జరిగిన సభలో రాపూరు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గౌస్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు, ప్రభుత్వం ఆవలందిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి ఆకర్షితులమై టిడిపిలో చేరామని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు, సదాశివం, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జోరపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, రాపూరు పట్టణ కమిటీ, జనసేన పట్టణ కమిటీ మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ మేకపాటి పరామర్శ



**మర్రిపాడు మేజర్ న్యూస్** :మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి వైఎస్సార్సీపీ నాయకులు పోలిరెడ్డి చిన్నారెడ్డి సోదరుడు వెంకటేశ్వరరెడ్డి బుధవారం మృతి చెందడంతో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తీరం..... పసుపుమయం....





**- తొలి అడుగు.. అద్వితీయం.**

**- మత్స్యకారులకు అండగా ఉంటాము.**

విడవలూరు (మేజర్ న్యూస్)ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మండలంలోని రామతీర్థం నుంచి బుధవారం తొలి అడుగు వేశారు. రామతీర్థం లోని రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన వేమిరెడ్డి దంపతులు అనంతరం రామచంద్రపురం పంచాయతీ పరిధిలోని పాతూరు, కొత్తూరు మీదుగా వెంకటరామాపురం వరకు ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు దీంతో తీరమంత పశుమయంగా మారింది. ఇంటింటికి తిరిగిన వేమిరెడ్డి దంపతులు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీమతి ప్రశాంతిరెడ్డి, టీడీపీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి రామతీర్థం తెలుగుదేశం-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచార రథంపై ఎక్కిన వేమిరెడ్డి దంపతులు.. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోవూరు తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ 'కోవూరు నియోజకవర్గ అక్కచెల్లెమ్మలకు, అన్నా తమ్ముళ్లకు, అవ్వా తాతలకు, మత్స్యకార సోదరులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ నియోజకవర్గ మార్పు కోసం, గ్రామాల అభివృద్ధి కోసం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేదానికోసం మీ కోసం పనిచేసేందుకు నేను ముందుకు వచ్చానని తెలిపారు. నా అజెండా ఒకటే. అదే అవినీతిరహిత, వివాదరహిత కోవూరును తయారు చేసుకోవడం అని అన్నారు. కోవూరు అంటే ప్రశాంతతకు మారు పేరు కావాలి. అభివృద్ధికి చిరునామా అవ్వాలి. అందుకోసం టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని కోరారు.ఈ ప్రభుత్వంలో ఏ మత్స్యకార కుటుంబానికి మేలు జరగలేదని, ఏ మత్స్యకార యువకుడికైనా స్థానికంగా ఉద్యోగాలు వచ్చాయా..?, ఏ మత్స్యకార మహిళ అయినా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో, ఎమ్మెల్యే హయాంలో మత్స్యకారులకు వలలు అందింది లేదనీ, మోటార్లు పంపిణీ చేయలేదని. డీజిల్ సబ్సిడీ అందరికీ అందించలేదు అనేది వాస్తవని గుర్తు చేశారు. ఎక్కడో కన్యాకుమారి నుంచి ఇక్కడ మన మత్స్య సంపదను దోచేస్తున్నా.. మిమ్మల్ని ఆదుకున్నవారు లేరు. అందుకే నేను మీ ముందుకు వస్తున్నా అని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నెల్లూరు జిల్లా ఆక్వా రంగానికి గుండె లాంటి కోవూరులో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా పట్టించుకునే వారే లేరని, మత్స్యకారులు చేపలు అమ్ముకునే సరైన వసతులు లేవని. ఫిషింగ్ ఫ్లాట్‌ఫాంలు లేవు. ఫిషింగ్ జెట్టీలు లేవనీ మార్కెటింగ్ సౌకర్యాలు లేవనీ నా మత్స్యకార సోదరులు సీడ్ కొనలేకపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీడ్ ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయానీ అవి అందుబాటులోకి రావాలన్నా.. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా.. టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం రావాలినీ అన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా నేను గెలిస్తే.. వీటన్నింటినీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తుపానులు వస్తే ఈ ప్రభుత్వం ఏనాడైనా ఆదుకుందా...? మీరు ఎక్కడ తల దాచుకున్నారో, ఏం తింటున్నారో, ఎలా ఉన్నారో అని ఆలోచించిందా అని ప్రశ్నించింది. షెల్టర్లు పూర్తిగా పాడయిపోయాయని మత్స్యకార గ్రామాల్లో రోడ్లు సరిగా లేవనీ. కాలువలు కనిపించలేదని. పంచాయతీ పాలనను అస్తవ్యస్తం చేసిన ఈ ప్రభుత్వం నుంచి మనకు విముక్తి కావాలంటే ఉమ్మడి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరింది. ప్రజా ప్రభుత్వంలో అన్ని వసతులు ఏర్పాటు చేసుకుందాం. మన గ్రామాలను తీర్చిదిద్దుకుందాం' అంటూ పిలుపునిచ్చారు. 'ఇక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సూపర్ 6 పథకాలు ప్రవేశపెడతారనీ అన్నదాతకు ఆర్థిక సాయం పేరుతో సంవత్సరానికి 20 వేలు అందించడం ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళ ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. దీపం పథకం కింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తుందనీ. 18 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీకి నెలకు 15 వందలు అకౌంట్‌లో వేస్తారనీ తెలిపారు. తల్లికి వందనం పేరుతో చదివే ప్రతి ఒక్కరికీ 15 వేల చొప్పున ఆ తల్లికి అందిస్తారనీ అన్నారు. నిరుద్యోగులకు 3 వేల నిరుద్యోగ భృతి అందిస్తారనీ. ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి మంచి నీరు అందించే వసతులు కల్పిస్తారనీ తెలిపారు. పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసి వారి జీవన ప్రమాణాలు పెంచే చర్యలు తీసుకుంటారనీ బీసీలకు రక్షణ చట్టం పేరుతో వారికి తోడుగా నిలుస్తామన్నారు.

**అభివృద్ధికి కృషి చేస్తా...**

అనంతరం తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రశాంతిరెడ్డిని, నన్ను ఆశీర్వదించడానికి ఇక్కడికి వచ్చిన టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మత్స్యకార సోదరులకు రుణపడి ఉంటానని తెలిపారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న మాకు శివయ్య పూజతో ఎన్నికల ప్రచారం ప్రారంభించడం, అందుకు మీ అందరి ఆశీసులు తోడవడం ఆనందంగా ఉందన్నారు.ఇది మా ఎన్నికల ప్రచారం అనడం కంటే.. కోవూరు అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమం అని అంటే బాగుంటుందనీ. కోవూరు టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రశాంతి రెడ్డి, ఎంపీ గా నేను గెలిస్తే.. ఈ రాష్ట్రంలోనే కోవూరు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్ గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వచ్చే ఐదేళ్లు కోవూరు నియోజకవర్గంలో జరిగే మార్పులు మీరందరూ తప్పకుండా చూస్తారనీ గ్రామాల్లో రోడ్ల దగ్గరి నుంచి వీధి దీపాల వరకు, యువతకు ఉద్యోగాలు, స్థానికంగా మత్స్యకారులకు వసతులు వంటివి అనేకం ఏర్పాటు చేయించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నరు. మీరు ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారా...?' అని అన్నారు. మత్స్యకార యువత సరైన ఉపాధి లేక వలసలు వెళుతున్నారు. వారికి ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా కంపెనీలు తీసుకువస్తామన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే మన జిల్లా, మన కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందనీ. కాబట్టి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయి, వేయించి ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా నన్ను గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి సంబంధించిన నూతన గీతాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు ఆవుల వాసు వంశీకృష్ణారెడ్డి చైతన్య ఆవుల రవీంద్ర, చిన్నిబాబు, ప్రభాకర్, కృష్ణపట్నం శీనయ్య, ఆవుల రవిచంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలో 3 కోట్ల రూపాయల బియ్యం,వంట నూనె పంపిణీ చేశా.. మంత్రి కాకాణి..



పొదలకూరు మేజర్ న్యూస్.. కరోనా కష్టకాలంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మూడు కోట్ల రూపాయల విలువైన బియ్యం, వంట నూనె పంపిణీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.పొదలకూరు మండలం మొగళ్లూరు లో బుధవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గం చేపట్టని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుర్తు చేశారు. కరోనా సమయంలో సోమిరెడ్డి ప్రజలకు కనిపించకుండా పోయాడని విమర్శించారు. సూర్యుడు తూర్పున ఉదయించి, పడమర అస్తమించడం ఎంత వాస్తవమో.. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడం, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం అంతే ఖాయమన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మతతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడని విమర్శించారు. తన కృషితో సర్వేపల్లి నియోజకవర్గం నెల్లూరు జిల్లాలోనే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా నాగరత్నం యాదవ్



నెల్లూరు (స్టోన్ హౌస్ పేట)జనసేన పార్టీ కృష్ణ, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా నెల్లూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ మహిళా నాయకురాలు జి.నాగరత్నం యాదవ్ ను నియమించారు. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 మార్చి వరకు ఈ పదవి ఉంటుందని పేర్కొన్నారు. జనసేనలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

# కాకాణి అరాచకాలకు ఇక పుల్ స్టాప్ పడింది. : మాజీ మంత్రి సోమిరెడ్డి

**మండలాన్ని ఎవరు అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా! కాకాణి**

**పదేళ్లు దోచుకుని ఇప్పుడు ప్రమాణాలు చేసి ప్రయోజనం ఏంటి?**

పొదలకూరు : కాకాణి అవినీతి, అక్రమాలతో వెనుకబడిన సర్వేపల్లి నియోజకవర్గానికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అయ్యప్ప నగర్, శ్రీహరి కాలనీలో వారి కుమారుడు రాజగోపాల్ రెడ్డి ,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు ప్రజల ఓట్లతో గెలిచిన కాకాణి హయాంలో అభివృద్ధి జరిగిదా? లేదా తన హోయంలో అభివృద్ధి జరిగిదో..తనతో చర్చికి రావడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. పదేళ్ల జనాలను పట్టించుకోకుండా, కక్ష రాజకీయాలు చేసిన ఇప్పుడు" నాయకుల వద్ద మిమ్మల్ని నేను బాగా చూసుకుంటా" అని కాకాణి ప్రమాణాలు చేస్తున్నారని ఆ ప్రమాణాలను ప్రజలు నమ్మరన్నారు. కాకాణి అరాచకాలు పులిస్టాప్ పడిందన్నారు. మొగళ్లూరు, వరదాపురం, మరుపూరు, వైట్ క్వార్ట్జ్ దోపిడీతో కోట్లకు పడగలెత్తారన్నారు. ఆరు నెలల్లో కరోనా ప్యాలెస్ నిర్మించుకున్న మంత్రి కాకాణి నియోజకవర్గం లోని పేదలకు మాత్రం ఐదు ఏళ్ళు జగనన్న గృహాలు ఇవ్వలేదని, నాసిరకం నిర్మాణాలు జరిపారని ఎద్దేవా చేశారు. ఒకే పార్టీలో 40 ఏళ్లుగా సేవలందిన తన కోసం కాకపోయినా, జనం కోసం నియోజకవర్గ భవిష్యత్తు కోసం తనకి ఈసారి ఓటెయ్యాలన్నారు. మంత్రి కాకాణి కాంగ్రెస్ లో రాజశేఖర్ రెడ్డి జడ్పీ చైర్మన్‌గా పనిచేస్తూ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పొదలకూరులో పెట్టడాన్ని వ్యతిరేకించారని గుర్తు చేశారు.



పొదలకూరు కి మంత్రి కాకాణి ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలన్నారు. పొదలకూరు చుట్టూ ప్రక్కల బినామీలతో 300 ఎకరాలను భూమిని కొనుగోలు చేశారన్నారు. అనేక భూ కుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆలోచించి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు ,బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు ,కలిసేటి ప్రభాకర్ రెడ్డి ,పులిపాటివెంకటరత్నం నాయుడు, మస్తాన్ భాష, అక్కెంసుధాకర్ రెడ్డి , బక్కయ్య నాయుడు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ఆదాల సుగుణమ్మ అరుణ మస్తానమ్మ వెన్నపూస రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు